Digital News, E- Paper

# శనార్థి తెలంగాణ

www.shanaarthitelangana.com

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం...




సంపుటి : 01 సంచిక : 47 | ప్రచురణ : రంగారెడ్డి | ఎడిటర్ : పి.భిక్షం గౌడ్ | మంగళవారం, 20-10-2026 | పేజీలు : 4 ధర :- 02/-

- భారత్ ఫ్యూచర్ సిటీని సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2.0 ఏర్పాట్లపై సమీక్ష
- నవంబర్ 15 నాటికి పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- వచ్చే ఏడాది జూన్ నాటికి రతన్ టాటా రేడియల్ రోడ్డు ప్రారంభం లక్ష్యం
- పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో ఏర్పాట్లుండాలని సూచన

# 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'

## రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చే సదస్సు: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, శనార్థి తెలంగాణ, అక్టోబర్ 19 :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పర్యటించి, పలు అభివృద్ధి పనులపై కీలక ఆదేశాలు జారీ చేశారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, అవసరమైతే కార్మికుల సంఖ్యను పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు 'భారత్ ఫ్యూచర్ సిటీ' వేదికగా జరగనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ఏర్పాట్లపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. 'మీ పెట్టుబడులు మాతో సురక్షితం' అనే భరోసాతో ఈ సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలోనే నిర్వహించనున్నందున, యూనివర్సిటీ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి, సదస్సు ఏర్పాట్లపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు.

ఈ సదస్సును అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించాలని, దేశ, విదేశీ పారిశ్రామికవేత్తలను



ఆకర్షించేలా ఏర్పాట్లు ఉండాలని సీఎం సూచించారు. నవంబర్ 15 నాటికి ఓపెన్ ప్రమిసెస్ పనులు, నవంబర్ చివరి నాటికి సమ్మిట్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని గడువు విధించారు. ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా ఆదేశించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' కేవలం ఒక

2 లో..

## రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం రేవంత్

# దసరా శుభాకాంక్షలు

- రాష్ట్ర ప్రజలకు గవర్నర్, సీఎం విజయదశమి శుభాకాంక్షలు
- చెడుపై మంచి సాధించిన విజయానికి దసరా ప్రతీక అని వెల్లడి
- ప్రతి ఒక్కరికీ అష్టైశ్వర్యాలు, విజయాలు చేకూరాలని ఆకాంక్ష
- జమ్మి ఆకులను బంగారంగా భావించడం మన సంప్రదాయమన్న సీఎం



**హైదరాబాద్, శనార్థి తెలంగాణ, అక్టోబర్ 19 :** రాష్ట్ర ప్రజలకు గవర్నర్ శివప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అయిన ఈ పండుగతో ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి

తరువాయి 2లో..

# 50 డిగ్రీలకు చేరనున్న ఎండలు

## గోదావరి నీటి నిల్వపై మంత్రి తుమ్మల కీలక ప్రకటన



- సూపర్ ఎల్‌నినోతో ఎండలు 50 డిగ్రీలు దాటే అవకాశం ఉందని తుమ్మల వ్యాఖ్య
- వర్షాలు తగ్గితే భూగర్భజలాలు అడుగంటిపోయే ప్రమాదం
- గోదావరి నీటిని నిల్వ చేసేందుకు ప్రభుత్వం చర్యలు

2 లో

## టీసీఎస్ఎస్ ఆధ్వర్యంలో సింగపూర్‌లో

# ఘనంగా బతుకమ్మ వేడుకలు



- సింగపూర్‌లో టీసీఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు
- వీడియో సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 2500 మందికి పైగా హాజరైన ప్రవాసులు, స్థానికులు
- 150కి పైగా బతుకమ్మలతో పోటాపోటీగా పాల్గొన్న మహిళలు
- కొత్త వేదిక, భారీ LED స్క్రీన్లు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ

2 లో..

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు నీటి మళ్లింపు ఆరోపణలు

## కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు

- మహేశ్ గౌడ్, పొంగులేటి, వంశీకృష్ణకు బీఆర్ఎస్ నోటీసులు
- నోటీసులు జారీ చేసిన సోమ భరత్ కుమార్
- సోషల్ మీడియా పోస్టులు తొలగించాలని బీఆర్ఎస్ డిమాండ్
- తప్పుడు ప్రచారాన్ని ఉపసంహరించుకోవాలని సూచన
- స్పందించకపోతే పరువు నష్టం సహా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక





**హైదరాబాద్, శనార్థి తెలంగాణ, అక్టోబర్ 19 :** కొండపోచమ్మ సాగర్ నీటిని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు మళ్లించారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపిస్తూ ముగ్గురు కాంగ్రెస్ నేతలకు బీఆర్ఎస్ లీగల్ నోటీసులు జారీ చేసింది. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎంపీ గడ్డం వంశీకృష్ణకు ఈ నోటీసులు పంపించింది. బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ, లీగల్ సెల్ ఇన్‌ఛార్జ్ సోమ భరత్ కుమార్ వీటిని జారీ చేశారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీసేలా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ లీగల్ సెల్ పేర్కొంది. ఈ అంశంపై ఇప్పటికే 'వెలుగు' దినపత్రిక యాజమాన్యం, ఎడిటర్‌కు నోటీసులు పంపించినట్లు

తరువాయి 2లో..

## ఇది ప్రకృతి వైపరీత్యం కాదు, ప్రభుత్వ సృష్టించిన కరవు: నిరంజన్ రెడ్డి

- రైతుల కష్టాలకు ప్రభుత్వ అసమర్థతే కారణమన్న నిరంజన్ రెడ్డి
- శ్రీశైలంలో 70 టీఎంసీల నీరున్నా పాలమూరు, కల్వకుర్తి పంపులు నడపడం లేదని ఆరోపణ
- నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని డిమాండ్



**హైదరాబాద్, శనార్థి తెలంగాణ, అక్టోబర్ 19 :** తెలంగాణలో రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ అసమర్థతే కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని పెద్దగూడెం తండాలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పర్యటించిన ఆయన, ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఇది ప్రకృతి వైపరీత్యం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన కరవని ఆయన విమర్శించారు.

తరువాయి 2లో..

# అనుమతి లేకుండా కాల్ రికార్డింగ్ చేస్తున్నారా..? చట్టపరమైన చిక్కులు తప్పవు

- వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు
- రికార్డింగ్‌ను ఇతరులకు పంపే ముందు జాగ్రత్త...
- కోర్టులో కాల్ రికార్డింగ్ చెల్లుబాటు కావాలంటే నిబంధనలు పాటించాల్సిందే

**తెలంగాణ బ్యూరో శనార్థి తెలంగాణ, అక్టోబర్ 19 :** ప్రస్తుత డిజిటల్ యుగంలో స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరగడంతో ఫోన్ సంభాషణలను రికార్డ్ చేయడం సర్వసాధారణంగా మారింది. అయితే, ఎదుటివారికి తెలియకుండా ఫోన్ కాల్స్ రికార్డ్ చేయడం, ఆ సంభాషణలను ఇతరులకు పంపించడం లేదా సోషల్ మీడియాలో ప్రచారం చేయడం వంటి చర్యలు కొన్ని సందర్భాల్లో చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చు. ముఖ్యంగా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే న్యాయపరమైన పరిణామాలను ఎదుర్కోవాల్సి రావచ్చు.



గోప్యతకు భంగం కలిగిస్తే ఇబ్బందులే

ఫోన్‌లో మాట్లాడే సమయంలో వ్యక్తిగత విషయాలు, కుటుంబ సమాచారం, వ్యాపార

తరువాయి 2లో..

# ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో బీజేపీ నుంచి భిక్షం గౌడ్!

**బీసీ కార్డు కలిసొచ్చిన MLC టికెట్టు - పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి బీజేపీ టికెట్ ఖరారైనట్లు సమాచారం**

**నల్లగొండ, శనార్థి తెలంగాణ ప్రతినిధి:** ఖమ్మం – నల్గొండ – వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా భిక్షం గౌడ్ పేరు దాదాపు ఖరారైనట్లు విశ్వసనీయ సమాచారం. బీసీ సామాజిక వర్గానికి చెందిన

తరువాయి.. 2లో..



# దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ధరించిన వస్త్రాల వేలం పాట



**మొగుల్లపల్లి, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** మండలంలోని ఇస్సిపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ ముగింపు ఉత్సవాలను ఆలయ పూజారి సరస్వతి బట్ల ధనంజయ అధ్యక్షతను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరతరాలుగా ప్రతి ఏట కొలిచే దుర్గా దేవి అవతరాల్లో ధరించిన వస్త్రాలను వేలం వేయడం ఇక్కడ ఆనవాయితీ తెలంగాణ హిందూ సాంప్రదాయాలకు ప్రసిద్ధిగాంచిన ఈ పండుగ భావితరాలకు అర్థమయ్యే ఆకాంక్షలతో మన బాధ్యతగా భావించి జరుగుతుంది. ఇక్కడ వస్త్రాల కోసం అధిక సంఖ్యలో ప్రజలంతా తండోపతండాలుగా పాల్గొంటారు. అమ్మవారి కృప కటాక్షం కలిగి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో గుణ బాల ధైర్యం విజ్ఞాన విధేయత విద్య బోధనలతో సుఖ సంతోషాలతో సంతాన మోక్షం కలుగుతాయని నమ్మకంతో అధిక సంఖ్యలో పాల్గొంటారు. ఈ సందర్భంగా మొదటిరోజు మహా లక్ష్మీదేవి అవతారంలో ధరించిన వస్త్రం 4500, జగన్నాథుల శ్రీనివాస్ సొంతం చేసుకున్నారు.

2వ,రోజు గాయత్రీ దేవి అవతారంలో ధరించిన వస్త్రం 4100, పేర్వలా శ్యామ్ రావు సొంతం చేసుకున్నారు. 3వ,రోజు అన్నపూర్ణదేవీ అవతారంలో ధరించిన వస్త్రం 4000, పెల్లి సుదర్శన్ సొంతం చేసుకున్నారు. 4వ,రోజు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలోని వస్త్రం 4500, పొన్నాల సుమన్ సొంతం చేసుకున్నారు 5వ, రోజు బాలత్రిపురి దేవి అవతారంలోని వస్త్రం 4500, పొన్నాల మల్లారెడ్డి సొంతం చేసుకున్నారు. 6వ,రోజు సరస్వతి దేవి అవతారంలోని వస్త్రం 5500 యార మల్లారెడ్డి సొంతం చేసుకున్నారు. 7వ, రోజు మహా చండీ దేవి అవతారంలోని వస్త్రం 5500 యార రవీందర్ సొంతం చేసుకున్నారు. 8వ రోజు దుర్గాదేవి అవతారంలోని వస్త్రం 4000,పెర్వాలా శ్రీనివాస్ సొంతం చేసుకున్నారు. 9వ రోజు మహిషాసురవర్దిని అవతారంలోని వస్త్రం 6500 పొన్నాల ఆదిరెడ్డి సొంతం చేసుకున్నారు. 10వ రోజు రాజరాజేశ్వరి దేవి అవతారంలోని వస్త్రం 4000. గిర్ని కొమురయ్య సొంతం చేసుకున్నారు.

# నాగారంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** మండలంలోని ఆయా గ్రామాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు తంగేడు, బంతి, చామంతి, గునును, టేకు, వివిధ రంగు, రంగుల పూలతో బతుకమ్మలను అలంకరించుకొని, సాయంకాలం భక్తి, శ్రద్ధలతో గ్రామాల్లోని వీధుల గుండా బతుకమ్మ, ఉయ్యాల పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు. చిత్తుచిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, ఒక్కేసి పువ్వేసి చందమామ ఒక్క



జాములాయే చందమామ అంటూ పాటలు పాడి ఆటలు ఆడారు. ఇస్తినమ్మ వాయనం పుచ్చుకుంటి నమ్మ వాయనం అంటూ మహిళలు వాయినాలు ఇచ్చి పుచ్చుకున్నారు. అనంతరం బతుకమ్మలను ఆయా గ్రామాల చెరువులలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, మహిళలు, యువతి, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో ప్రేక్షకులను అలరిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు



**సూర్యాపేట జిల్లా/చింతలపాలెం/ శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** చింతలపాలెం మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ క్రీడాభిమానులను అలరిస్తోంది. మొత్తం 40 జట్లు పాల్గొనగా, పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. క్రీడాకారులు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్‌లో ప్రతిభ కనబరుస్తూ విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు స్నేహభావాన్ని పెంచేందుకు ఈ టోర్నమెంట్ దోహదపడుతోంది. ఆదివారం లీగ్ మ్యాచ్‌లు పూర్తికానున్నాయని శ్రీ వెంకటేశ్వర యూత్ నిర్వాహకులు మామిడి వెంకటేశ్వర్లు, హనుమంతరావు, సాయి, దుర్గారావు, అనిల్, నవీన్, రవి తెలిపారు. టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

# దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ దంపతులు

**చిట్యాల, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్ దంపతులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో



ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం వల్ల ప్రజల్లో భక్తిభావం, ఐకమత్యం పెంపొందుతాయని పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి మాలదారులు, మహిళలు పాల్గొన్నారు.

## సద్దుల బతుకమ్మ సంబరాలతో సందడిగా మారిన ఇస్సిపేట గ్రామం



**మొగుల్లపల్లి, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** మండలంలోని ఇస్సిపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా అంబరాన్ని అంటుకున్న సంబరాలు ఘనంగా కొనసాగాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సిద్ధమై తీరక్క రంగు రంగు ల పువ్వులతో అందంగా పేర్చిన బతుకమ్మలతో మహిళలు యువతలు పిల్లలు గ్రామ ప్రజలంతా సాంప్రదాయ దుస్తుల్లో అధిక సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మల చుట్టూ చేరి ఆటపాటలతో డీజే శబ్దాల మధ్య కోలాటాలు దాండియా నృత్యాలు ఆడుతూ పాడుతూ సందడి చేశారు. అందర్నీ కనువిందు చేస్తూ హిందూ బంధువుల ఐక్యతను చాటి చెప్పే విధంగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో యువత చిన్నారుల సైతం ఉత్సాహంగా పాల్గొనడం వల్ల ఇస్సిపేట గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు ఆటపాటలు కోలాటాలతో గ్రామం సందడిగా మారింది.

## సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న సర్పంచ్ పెనుగుల గట్టయ్య



**మొగుల్లపల్లి, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** జయశంకర్ భూపాల పల్లి జిల్లా మొగుల్లపల్లి మండలంలోని పాత ఇస్సిపేట గ్రామా ప్రక్కన శ్రీ మాడెలయ్య దేవస్థాన ప్రాంగాణంలో ఆడ పడుచులు భక్తిశ్రద్ధలతో.. ఉత్సాహంగా, ఆటపాటలతో ఆడుకునే సద్దుల బతుకమ్మ వేడుకలలో భాగంగా. పాత ఇస్సి పేట గ్రామ సర్పంచ్ గట్టయ్య ఆడపడుచుల కోరిక మేరకు నూతనంగా బతుకమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సర్పంచ్ పెనుగుల గట్టయ్య బతుకమ్మ విగ్రహ ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా పంచాయతీ సిబ్బందిచే గ్రామంలోని వీధులను, ముఖ్య కూడళ్లను శుభ్రం చేయిస్తూ..రోడ్లకు ఇరువైపులా ఉన్న ముండ్ల పొదలను తొలగిస్తూ..గ్రామంలో వెలుగులు విరజిమ్మేలా వాడ వాడల వీధిలైట్లను ఏర్పాటు చేస్తూ..ఆడపడుచులు ఆనందోత్సవాల మధ్య బతుకమ్మను నిర్వహించుకునేలా కృషి చేస్తున్నారు. కాగా సర్పంచ్ పెనుగుల గట్టయ్య చేస్తున్న కృషిని ప్రజలు, అధికారులు అభినందిస్తున్నారు.

## వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు పూల పండుగలో పాల్గొన్న మహిళలు..

**ఆటపాటలతో సందడిగా వేడుకలు**



**మేళ్లచెరువు, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** మేళ్లచెరువు మండల కేంద్రంలో చౌదరి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో చివర రోజైనా సద్దులు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరుపుకున్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సంబరాలు చేసుకున్నారు. తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని నింపాయి. చివరి రోజు సద్దుల బతుకమ్మ వేడుకల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌరమ్మకు వీడ్కోలు పలికారు.

# దుర్గామాత వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**సూర్యాపేట / నాగారం, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** దేవిశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన కనకదుర్గా మాత విగ్రహం వద్ద ఆదివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు కాశీ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కన్నబోయిన వెంకట భిక్షం, సర్పంచ్ వంగూరు దామోదర్, భక్తులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండలో వైభవంగా సద్దుల బతుకమ్మ సంబరాలు

**దోమకొండ, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే ముఖ్యమైన పండగలలో ఆత్మీయ దేవతగా సద్దుల బతుకమ్మ పండుగ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంతో పాటు ముత్యంపేట్ అంబర్పేట్ సంగమేశ్వర్ అంచనూర్ తదితర గ్రామాలలో శనివారం వైభవంగా బతుకమ్మ పండుగ నిర్వహించారు. ఉదయం నుంచే మండలంలోని అన్ని గ్రామాలలో పండుగ వాతావరణం కనిపించింది. ఈనెల 10వ తేదీన ఎంగిలి బతుకమ్మతో ప్రారంభమైన బతకమ్మ పండగ సంబరాలు సద్దుల బతుకమ్మతో శనివారం ఘనంగా ముగిశాయి. ముఖ్యంగా బతుకమ్మ తయారు చేయడం కోసం ఉదయం నుంచి మహిళలు నిమగ్నం అయినారు. ప్రతి ఏటమాదిరి ఉదయం వేళనే తమ పిల్లలతో పాటు మహిళలు నూతన వస్త్రాలను ధరించి బంతి చామంతి గునుగు మరియు తీరొక్క రంగురంగుల పూలతో ఇత్తడి స్టీల్ పళ్లాలలో గుమ్మడాకులను పరిచే త్రికోణాకారంలో చూడముచ్చటగా అందంగా బతుకమ్మలను పేర్చినారు. తీర్చిన బతుకమ్మకు పసుపు కుంకుమలతో అలంకరించి అగర్బత్తిల నుంచి గౌరమ్మకు ప్రత్యేక పూజలు జరిపారు. తమ కుటుంబాలు సకల సౌభాగ్యాలతో చల్లగా చూడమని మహిళలు బతుకమ్మలను భక్తితో ప్రార్థించారు పండగ రోజున ఆడపడుచులు అత్తారింటి నుంచి పుట్టింటికి చేరుకోవడం వలన ఊరంతా పండుగ వాతావరణం కనిపించింది. పేర్చిన బతుకమ్మలను వారింట్లో మహిళలు పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇక సాయంత్రం వేళ పట్టుబట్టలతో మహిళలు ముస్తాబై మండల కేంద్రంలోని బురుజు వద్ద శివరామంది రోడ్ పలుగడ్డ ప్రాంతంలోని సుభాష్ విగ్రహం వద్ద పనగట్లలో గ్రామంలోని ప్రధాన కూడలిలో బతుకమ్మలను ఒక దగ్గరికి చేర్చి బతుకమ్మల



చుట్టూ మహిళలు వలయాకారంలో తిరుగుతూ ఒకే రకంగా చప్పట్లు కొడుతూ చేతులను ఆడిస్తూ బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో .... వివిధ రకాల బతుకమ్మ పాటలతో మండల కేంద్రమంతా మారుమ్రోగింది. ఈ ఏడు సద్దుల బతుకమ్మ సంబరాలు కనువిందుగా సాగింది. చీకటి పడుతుండగా బతుకమ్మలను తీసుకొని మండల కేంద్రంలోని గడికోట సమీపంలో గల కుడి చెరువుకు వెళ్లి నీళ్లలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. అనంతరం తమ వెంట మహిళలు తీసుకుపో యిన రకరకాల పదార్థాలను ఒకరికొకరు ఇచ్చుకుంటూ పిల్లలతో పాటు ఆరగించారు. పండగను అత్యంత వైభవంగా జరిపేం దుకు గాను స్థానిక గ్రామ సర్పంచ్ ఐరేనీ నరసయ్య ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బందితో బురుజు ఆవరణ మొదలుకొని ప్రధాన వీధులలో శివాజీ విగ్రహం నుంచి కుడి చెరువు వరకు రోడ్డును శుభ్రం చేయించి భారీ ఎత్తున రోడ్లకు ఇరువైపులా రంగురంగుల విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ సిబ్బంది కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. దసరా పండుగ రోజున జాతీయ జెండాను ఎగరవేసేందుకు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్



**సూర్యాపేట, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** సూర్యాపేట జిల్లా కేంద్రంలో బతుకమ్మ సంబరాలు అత్యంత ఘనంగా, వైభవంగా జరిగాయి. తీరొక్క రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో జిల్లా కేంద్రం కోలాహలంగా మారింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి మరియు మాజీ ఎంపీ బడుగు లింగయ్య యాదవ్ విచ్చేశారు. వారు మహిళలతో కలిసి వేడుకల్లో పాల్గొని, జిల్లా ప్రజలందరికీ సద్దుల బతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని కొనియాడారు. ప్రకృతిని, పూలను దైవంగా భావించి పూజించే ఏకైక గొప్ప సంస్కృతి మన తెలంగాణకే సొంతమని ఆయన పేర్కొన్నారు. గునుగు, తంగేడు, కట్ల, చామంతి వంటి విభిన్న రకాల పూలను ఒక గోపురంలా అమర్చి, ప్రకృతి మాతను ఆరాధించే ఈ విధానం విశిష్టమైనదని చెప్పారు.

**సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధి, సద్దల చెరువు రూపాంతరం**

నియోజకవర్గ ప్రగతిని ప్రస్తావిస్తూ.. గత కొన్ని ఏళ్లుగా సూర్యాపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపిన విధానాన్ని వారు గుర్తుచేశారు. ముఖ్యంగా ఒకప్పుడు సాదాసీదాగా ఉన్న సద్దల చెరువును నేడు అద్భుతమైన 'మినీ ట్యాంక్ బండ్'గా తీర్చిదిద్దిన విధానాన్ని వివరించారు. ప్రజల ఆహ్లాదం కోసం, పర్యాటక ప్రాంతంగా సద్దల చెరువును అభివృద్ధి చేయడం వల్ల, నేడు పండుగ వేడుకలకు మరియు బతుకమ్మల నిమజ్జనానికి ఈ ప్రాంతం ఒక సుందర దృశ్యంగా మారిందని హర్షం వ్యక్తం చేశారు.

**ఆకట్టుకున్న ఆటపాటలు:** జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సంబరాలలో చిన్న పెద్ద అనే తేడా లేకుండా, పిల్లల నుండి వృద్ధుల వరకు అందరూ రంగురంగుల సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగు రంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ తిరుగుతూ చప్పట్లతో "బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.." అంటూ పాడిన పాటలు అందరినీ అలరించాయి. అనంతరం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# రాజావారి కోటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**సూర్యాపేట, శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19 :** మండల కేంద్రంలోని రాజావారి కోటలో డ్యాక్రి ఇన్‌స్టిట్యూషన్ ఆధ్వర్యంలో ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగురంగుల పూలతో 11 అడుగుల భారీ బతుకమ్మను అలంకరించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్రి ఇన్‌స్టిట్యూషన్ డైరెక్టర్ హిమబిందు, చైర్మన్ జితేంద్రబాబు, గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, మాజీ జెడ్పీటీసీ బాణాల కవితా నాగరాజు మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# మీర్‌పేట్‌లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

## ముఖ్య అతిథులుగా ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**మహేశ్వరం నియోజకవర్గం ప్రతినిధి శనార్తి తెలంగాణ :** మీర్‌పేట్: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని 58, 59, 60వ డివిజన్లలో బీజేపీ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు, డీకే అరుణమ్మ, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ నాయకులు అందెల శ్రీరాములు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. తెలంగాణ ఆడపడుచులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ వేడుకల్లో పాల్గొన్నారు. పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ మహిళలు వలయంగా చేరి పాటలు పాడుతూ సంప్రదాయ నృత్యాలతో సందడి చేశారు. పండుగ వాతావరణంతో ఆయా డివిజన్లలో సందడి నెలకొంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగకు విశిష్ట స్థానం ఉందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు, ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధానికి బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవన విధానంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు..!



**మునుగోడు ఆక్టోబర్ 19 శానార్తి తెలంగాణ**
నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని శివాజీనగర్ సన్ షైన్ స్కూల్ ప్రాంగణంలో చండూరు మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ కోడి సుష్మా-వెంకన్న గారి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి..కాలనీ మహిళలంతా ఒక్కటై రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఉత్సాహంగా పాటలు పాడుతూ, ఆటలాడుతూ సందడి చేశారు..చిన్నా పెద్దా తేడా లేకుండా కాలనీ మహిళలందరూ సాంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, ఒకరికొకరు వాయనాలు ఇచ్చిపుచ్చుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు..అనంతరం భక్తిశ్రద్ధలతో బతుకమ్మలను విసర్జించి, ప్రసాదాలు పంపిణీ చేశారు.

# ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో 600 మంది కాంట్రాక్ట్ హమాలీ కార్మికులకు బోనస్

**పటాన్‌చెరు పారిశ్రామిక వాడలోని ఏషియన్ పెయింట్స్ పరిశ్రమలో పనిచేస్తున్న సుమారు 600 మంది కాంట్రాక్ట్ హమాలీ కార్మికులకు బోనస్ అందజేత**



**సంగారెడ్డి ప్రతినిధి,శనార్తి తెలంగాణ, అక్టోబర్ 19:** అఖిల భారత ఐఎన్‌టియుసి అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవ రెడ్డి నాయకత్వంలో, కార్మికుల హక్కులకై ఐఎన్‌టియుసి రాజీలేని పోరాటం చేస్తుందని, బోనస్ రావడంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం కార్మిక సంఘం కార్యాలయంలో కార్మికులు అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి మిఠాయిలు పంపిణీ చేసి సత్కరించారు. అనంతరం కాంట్రాక్ట్ హమాలీ కార్మిక సంఘం అధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు కొల్కురి నర్సింహారెడ్డి మాట్లాడుతూ...

గత 15 సంవత్సరాలుగా కార్మిక సంఘం ఏర్పాటు చేసినప్పటి నుండి డాక్టర్ జి.సంజీవ రెడ్డి ఆదేశాలతో కార్మిక హక్కులకై రాజీలేని పోరాటం చేస్తున్నాం. దీని ఫలితంగానే ఈ సంవత్సరం కూడా బోనస్ సాధించాం.

- స్కిల్డ్ కార్మికులకు - రూ. 18,000/-
- సెమీ స్కిల్డ్ కార్మికులకు రూ. 14,000/-
- అన్ స్కిల్డ్ కార్మికులకు రూ. 12,000/-

బోనస్ ఇప్పించడం జరిగింది.

ప్రతి సంవత్సరం కార్మికులకు అండగా ఐఎన్‌టియుసి ఉంటుంది. కోటి మంది కార్మికులకు వేతనాలు పెంచిన ఘనత ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రివర్యులు డా. వివేక్ వెంకటస్వామి. బోనస్ ప్రకటించిన ఏషియన్ పెయింట్స్ యాజమాన్యానికి, కాంట్రాక్టర్లకు ప్రత్యేక కృతజ్ఞతల అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు మారగారి శ్రీనివాస్, చంద్రమౌళి, కరుణాకర్ రెడ్డి, మహేష్, బాలకృష్ణ, హమాలీ కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు అంజయ్య, రతన్ సింగ్, మౌలానా, ఆశిరెడ్డి, చందర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం



**చివరి లబ్ధిదారుడి వరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ.. ఇదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం**

**ఆర్థిక ఇబ్బందులెదురైనా సంక్షేమ పథకాల అమలు ఆగదు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరంతరాయంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**

**పాలేరు నియోజకవర్గం కూసుమంచిలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీకి శ్రీకారం చుట్టిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**రాష్ట్ర ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన శీనన్న**

**తెలంగాణ బ్యూరో శానార్తి తెలంగాణ :**
తెలంగాణలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని, చివరి అర్హుడైన లబ్ధిదారుడికి కూడా న్యాయం జరిగే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

దసరా పండుగను పురస్కరించుకొని తన సొంత నియోజకవర్గమైన పాలేరులోని కూసుమంచి క్యాంపు కార్యాలయంలో సోమవారం కూసుమంచి మండలానికి చెందిన రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను నిజం చేయాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ఆకర్షణీయమైన ప్రకటనలు, ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టిన గత ప్రభుత్వాల తరహాలో కాకుండా, ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ విధానమని తెలిపారు.

**రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం**

రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 4.50 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేయడంతో పాటు, హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. నగరంలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణ పనులు సైతం ప్రారంభించామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు తండాల్లో నివసించే అర్హులైన పేద కుటుంబాలకు కూడా విడతలవారీగా ఇళ్లు మంజూరు చేస్తున్నామని వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 2.30 లక్షల నుంచి 2.40 లక్షల వరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. ఆర్థికపరమైన సవాళ్లు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనుకడుగు వేయబోదని మంత్రి స్పష్టం చేశారు. మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని, ఎన్ని విడతలు అవసరమైనా పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని భరోసా ఇచ్చారు.

**పక్షపాతం లేకుండా పారదర్శకతకు పెద్ద పీట**

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక, మంజూరులో ఎలాంటి పక్షపాతానికి తావులేకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లోనూ అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేస్తున్నామని చెప్పారు. పేదరికమే ప్రామాణికంగా అర్హులను గుర్తించి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చివరి వ్యక్తి వరకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం**

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని మంత్రి వివరించారు. సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతు రుణమాఫీ, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, కూసుమంచి మండల ఎంపీడీవో జశ్వంత్ కుమార్, తహసీల్దార్ సైదులు, హౌసింగ్ డీఈ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధపూజ వాహన పూజ నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్, జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్



**మహబూబాబాద్ జిల్లా//మహబూబాబాద్// శనార్తి తెలంగాణ :** విజయదశమి వేడుకల్లో భాగంగా మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయుధపూజ మరియు వాహన పూజను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మరియు మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహాశబరీష్ దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు దసరా పండుగ సామగ్రి పంపిణీ




**జిన్నారం, అక్టోబర్ 19 (శనారి తెలంగాణ ):** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో 5వ వార్డు కౌన్సిలర్ శిల్పా నాగరాజు యాదవ్ మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగను పురస్కరించుకొని పండుగ సామగ్రిని పంపిణీ చేశారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి పండుగ కానుకలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శిల్పా నాగరాజు యాదవ్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమించే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. పండుగ వేళ కార్మికులతో సంతోషాన్ని పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. పండుగ సామగ్రిని అందజేసిన కౌన్సిలర్‌కు మున్సిపల్ కార్మికులు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల యాదయ్య యాదవ్, పర్శ శ్రీనివాస్ యాదవ్, పర్శ రాజు యాదవ్, సీత రాజు యాదవ్, సతన్నగారి మహేష్ యాదవ్, సంతోష్ యాదవ్, సాయిరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దినిగా దుర్గామాత దర్శనం



**మునుగోడు అక్టోబర్ 19, (శానార్తి తెలంగాణ):** చండూర్ మండలం నెర్మట గ్రామంలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి దసరా ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగు తున్నాయి. ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు అమ్మవారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా బండమీది తూర్పువెంకన్న దంపతులు ప్రత్యేక పూజలు, నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయానికి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. కట్టా స్వామి, బుర్కల శేఖర్, బండమీది పరమేష్,నారపాక అజయ్, బండమీది శివ,నారపాక వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి: తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్



**(సూర్యాపేట జిల్లా అక్టోబర్ 19) శనార్తి తెలంగాణ :** చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి వేదికగా ప్రాచుర్యంలోకి వచ్చిందని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. చరిత్ర ఇతిహాసాలు పురాణాల ఆధారంగా చెడుపై మంచి సాధించినందుకు సంకేతం గానే ప్రజలు విజయదశమి వేడుకలు జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు నవరాత్రిఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేయడం గొప్ప విషయం అన్నారు. సమాజం లో దైవ అనుగ్రహంతోనే మానవజాతి మనుగడ ఉంటుందని పంతంగి వీరస్వామి గౌడ్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా విజయదశమి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. జమ్మి చెట్టు కొమ్మ పాలపిట్ట ల సాక్షిగా ప్రతి ఒక్క కుటుంబంలో ఆనందోత్సవాలు ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ విజయదశమి మరియు దీపావళి శుభాకాంక్షలు పంతంగి వీరస్వామి గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రవణ్ కుమార్,జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి పట్టణ రియల్ ఎస్టేట్ కార్యదర్శి అయితే గాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్, జిల్లా రియల్ ఎస్టేట్ ఉపాధ్యక్షుడు కోడి లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్ పట్టేటీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

Editor P.Bhiksham Goud, Rachakonda printer's & publication's, Sri balaji printing press, H.No:-5-2-396, Venkateshwara colony, saheb nagar, Rangareddy, 500070
PRGI: TGTEL /26/A6429 office address : #5-4-183, Twin city towers complex, Abids, Hyd-500001, TG. sanarthitelangana@gmail.com. Contact number : 9959414494